
# జై శ్రీ రాం

# మాయమృగము

# సీతకు రాముడికి ముందే తెలిసన కొన్ని విషయాలు



శూర్పణఖ పలుకులు వినగానే, కామాంధుడైన రావణుడు, దౌర్భాగ్యపు బుద్ధికి బద్ధుడై రామ లక్ష్మణాదులపై ద్వేషమునువీడి, సీతఅపహరణమునకు చిత్ర విచిత్రములైన పన్నాగములు యోచించ మొదలుపెట్టెను. నిద్రాహారములు సయి తాము మాని ఒకే విచారమున మునిగెను.

ఆసభలో రామలక్ష్మణుల సౌందర్య గుణగణములను సోదరియైన శూర్పణఖ చెప్పుచుండ, అత్యంత ఆనందముతో వినుచూ, ఆనందబాష్పములు రాల్చుచు, మైమరచిన విభీషణుడు, ఆ సుందర దివ్యమంగళ విగ్రహములను తన హృదయ మున ప్రతిష్ఠించుకొని, వారిని ప్రత్యక్షముగా యేనాడు చూతునో? తరింతునో? వారిని వర్ణింతునో? అని చింతించుచూ, వీరు సాక్షాత్ దైవస్వరూపులే, కేవలము రాక్షస సంహారార్థమై అవతరించిన నరరూపులు అని దృఢము చేసుకొని వారిని తన సర్వస్వమును అర్పిత మొనరించి, ఆనాటినుండి, వారినే స్మరించుచూ జీవించ ప్రారంభించెను.

రావణుడు యోగభ్రష్టుడగుటచేత రాక్షసాకారుడై, రాక్షస నాయకుడై సంచ రించుచున్నాడే కాని, తను పరమాత్ముని పరమభక్తుడు, శ్రీమన్నారాయణుని తత్వము తనకు తెలియనిదికాదు. శ్రీరాముడు

సాక్షాత్ నారాయణుడేనని గుర్తించి, దేవతలకు ప్రీతినొసంగ, లోకమున రాక్షసత్వమును హతమార్ప ఈ రూపమున వచ్చెనని తనకు తెలియకపోలేదు. అయినా అతను నారాయణుని పొందుమార్గము వేరొకటి లేకపోవుతచేత, ఈ విధమైన హఠమును పూని, వారితో విరోధమును బలపరుచుకొని, వారి బాణములతోనే తాను చావవలేనని ఆశించి, ఈ తామస శరీరముతో అతనిని భజించి, భవసాగరమును దాటవలెనని అతని స్థిరసంకల్పము.

ఇంతలో, రాక్షసబుద్ధి ప్రభావముతో పుట్టిపెరిగిన కాయమగుటచేత, దైవ భావమును మరచి దానవ తత్వమును విచారించ పూనుకొనెను. క్షణము దైవత్వము, క్షణము దానవత్వము; ఈరీతిగా అస్థిరభావము కలవాడగుటచేత వారెవరో రాజ పుత్రులై వుందురానియూ, ఆ రాజపుత్రులను సంహరించి ఆస్త్రిని గోనితెత్తుననియూ తన సోదరికి వాగ్దానము చేసెను.

అంతటిలో సభ చలించి రథమును తెమ్మనమని భటులకు ఆజ్ఞాపించి వంటరిగా ఆ రథమును కూర్చొని సముద్రతీరమున నున్న మారీచునిగృహమునకు వెళ్ళెను. అక్కడ జరిగినవృత్తాంతామును మారీచునికితెలిపి మారీచుని తనకార్యములో భాగము వహించవలెనని ఆజ్ఞాపించెను. అయితే మారీచుడు రామలక్ష్మణుల శక్తిసామర్ధ్యము లను తాను ఇదివరకే అనుభవించితిననియూ, వారు సామాన్యులు కారనియూ, ఈ విధమైన ప్రయత్నమునకు సాహసించుట మంచిది కాదనియూ, అనేకవిధముల రావణునితో తెలిపిననూ, కామాంధుడైన రాక్షసునకు కర్తవ్యమును గుర్తించే శక్తీసామర్ధ్యము శూన్యమగుటచేత, మారీచుని శిక్షించుటకు ప్రయత్నించగ, మారీచుడు తనలోతాను రాక్షసుని చేతులలో చచ్చుటకంటె, రామ హస్తములలోనైన ప్రాణములు వీడుట మంచిదని తలంచి రావణుని ఇష్టమునకు వూకొట్టెను.

దండకారణ్యమునకు రావణుడు మారీచుని వెంటబెట్టుకొనివెళ్ళెను. మధ్యలో తాను వేసిన పన్నాగాములను వివరించి తేలిపెను. తన రాక్షస శక్తిచేత మారీచుని ఒక సుందరమైన బంగారుజింక రూపమును ధరించుమనిచెప్పి, సీతా రామలక్ష్మణులు నివసించు పర్ణశాలముందు అతి విచిత్రమైన ఆటల నాడుచుండుమని ఆజ్ఞాపించెను. మారీచునకు వేరు మార్గము లేక అంగీకరించెను; తదుపరి రాముడు నిన్ను పట్ట తరుముకొని వచ్చుననియూ, నీవు దూరప్రాంతములకుపరుగిడి, అక్కడ సీతా లక్ష్మణులు వినునట్లు, “హా సీతా, హా లక్ష్మణా” అని రామకంఠస్వరముతో గర్జించుము; తదుపరి జరుగవలసినదంతయూ నేను జరిపింతునని చెప్పి దూరమున రథమును నిలిపి, వారి నాటకమును వారు ప్రారంభించిరి.

ఇవి యిట్లుండ చిత్రకూట పర్వతమున పర్ణశాలలో సీతా రామలక్ష్మణులు, తాము యేతించిన కార్యము ప్రారంబించినదనట్లు, శ్రీరాముడు కందమూల ఫలములను తీసుకొని వచ్చుటకు లక్ష్మణుని వనమునకు పంపెను. ఇదే సమయమని తలంచి సీతతో ఈవిధముగ రాముడు సంభాషణ ప్రారంభించెను:

సఖీ! నీకన్నియూ తెలుసును. మనము ఏ కార్యము నిమిత్తమైన ఈభూలోకమునకు వచ్చితిమో మన ఇరువురకూ విదితమే. వచ్చిన పని ప్రారంభమయినది. నీ గుణశీలములు మహా పవిత్రము, మనమీ కాయము ధరించినది అగ్నిహోత్రాది కర్మలవలన; అనగా అగ్నిదేవుడు తెచ్చిన పాయసముచే నా కాయమును' యజ్ఞ క్రతువునకు అగ్నిహోమములు ప్రతిష్టించు ప్రదేశమును నాగలికట్టి దున్నుచుండ, జన్మించిన కాయము నీ కాయము. అన్నింటికి అగ్ని కారణము. కాయము నిలుచునది ఆ వేడిమి కాయము నందుండుటచేతనే, కాన నీవిక నీ దివ్య విభూతులు, అన్నిటిని దాచి, నీవు సామాన్య మానవ స్త్రీవలె ప్రవర్తించు.

నేనును, సామాన్య మానవమాత్రునిగా ప్రవర్తించి నీకొరకు విరహ శోకాదులు చూపుచూ ప్రవర్తింతును. ఈ వినోదము చూచూ లోకులు సామాన్య లక్షణాదులనే దృష్టియందుంచుకొందురు; అవి లోకాధార వృత్తులుగా స్వీకరింతురు. మన మొనర్చు ప్రతి చిన్న కార్యము, సంసారికి ఆదర్శవంత మైనట్టిదిగా వుండవలెను. సతీపతుల సభ్యతలకు యెట్టి అవాంతరముల వాటిల్లక,సత్యధర్మములకు విరుద్ధము కాక, శాస్త్ర సమ్మతమైన మార్గమును వీడక, సామాన్య మానవమాత్రులకు ఆదర్శవంతమైన జీవితము అందించుచూ, రావణ, రాక్షస సంహారము వరకు మనమీ నాటకము నాడవలసి వుంటుంది. అంతవరకు నీ దివ్యరూపమును అగ్నిలో ప్రవేశపెట్టి, సామాన్య మాయా మానుష విగ్రహధరివై సంచరించు, కారణము లేని కార్యము లోకవిరుద్ధము. నిష్కారణముగా రాక్షస సంహారమై నప్పటికినీ, ధర్మ విరుద్ధము కాని కారణము చూపి, కార్యమును నిరూపించవలెను.

కార్యకారణాదులు అవినాభావ సంబంధములు; నిన్ను రావణుడు తీసుకొని పోయినట్లు చూపి, వాని కామవృత్తులను లోకానికి వ్యక్తపరచ వలసియుండును. అంతేకాక వాని భక్తి ప్రపత్తులు ఉత్తమమైనవి కావనికూడా ఆస్థిక లోకానికి అందించటము అత్యవసరము. చిత్తశుద్ధి లేని ఆచార వ్యవహారములు అల్పకార్యములనియూ, కామవృత్తిచే యెట్టి భక్తిని ప్రదర్శించిననూ అది వట్టి చెత్తతో సమానమనియు, శక్తినిమిత్తమై తపస్సులు యజ్ఞ యాగాది క్రతువులు ఘోరముగా ఆచరించిననూ అవి క్షుద్ర సాధనలనే సత్యాన్నికూడా లోకనికి చాటుట అత్యవసరము. రాక్షస వృత్తులను వీడక దైవకార్యము

లెన్నిచేసినా అవి కాలమును అపవిత్రము గావించునవే కాగలవానికూడా రావణుని ఆదర్శమును నిరూపించవలెను.

ఈ అన్నింటికీ పైన వానికి యిచ్చిన శాపముకూడా మరొకవైపున భిన్నము కాకుండ చూచుకోవలసి వుండును. రావణుని వినాశకాలము ప్రారంభమైనది. నేడో రేపో ఇక మన వియోగము ప్రారంభముకూడా. మనకే నాటికి వియోగము లేదు. రాదు. కాని లోకవ్యవహారమున అట్లు నిరుపించవలసి వచ్చినది. తక్షణమే వెళ్లి నీవు ని దివ్యరూపమును అగ్నిని ప్రవేశింపుము. లక్ష్మణుడుకూడా ఫలములతో తిరిగివచ్చు వేళఅయినది. రావణుడుకూడా వికారబుద్ధులతో సర్వసిద్ధముగావున్నాడు." అని రాముడు తెలిపనారు.

అత్యంత రహస్యమును మరొకదానిని రాముడువెల్లడిచేసెను. నీవు అగ్నిలో ప్రవేశించి రాక్షస సంహారమున నీవును ణా కార్యములలో భాగము సహించవలసి వుంటుంది. నీవు నిమ్మిత్తమాత్రముగా సామాన్య రూపములో రావణుని ఆధీనములో వుండిన, నీ శక్తి అగ్నియందుండుటచేత, ఆ అగ్నిరూపమైన నీవు లంకనుభస్మము గావించవలసి వుండును. లంకను అగ్నికాదు భస్మము గావించుట, నీవే. అనగా సీతయే లంకను కాల్చెను. రాముడే రావణుని చంపెను. అన్న సత్యమును లోకానికి అర్థమగుట్లు చేయవలసి వున్నది. ఈ చమత్కారములు లక్ష్మణుని సహితము తెలియరాదు. లక్ష్మణుడు మన పరికరమేతప్ప అన్యశక్తికి సంబంధించడు.

ఈ కార్యము పూర్తిఅయి అయోధ్యకు ప్రవేశించే కాలమున నిన్ను అగ్నినుండి స్వీకరింతును. అదియూ లోకానికి ఒక విధమైన పరీక్షా లక్ష్యమును ఆదర్శమును నిరూపింతును. మన నాటకము నేటినుండి ప్రారంభమగుచున్నదని, యిరువురూ ప్లానువేసుకొని రావణుని రాకకై సంసిద్ధముగా వుండిరి. ఆ నాటినుండి సీత రాములు గావించు లౌకిక వియోగ తాపత్రయములు, శోకములు, వేదనలు, కేవలము నాటకములే కాని సత్యములుకావు. వారి యిరువురకూ వియోగమే లేదు, రాదు. వియోగముతో మానవులకు ఒక విదమైన నీతిని ప్రకటించ పూనుకొనిరి.

ఇంతలో లక్ష్మణుడు ఫలములతో ప్రవేశించెను. అందరూ ఆ ఫలములన్ను ఆరగించి చల్లని నీరును త్రావి ప్రకృతి సౌందర్యమును, రాక్షసుల ప్రవర్తనలను గురించి మాట్లాడుతూ, అరణ్యవాసమెంతో ఆనందదాయకము అన్నట్లు ఆనందముతో ముచ్చటించుచూ వుండిరి. సమీపించిన రావణ మారీచులు, వారిలో వారు యేరీతిగా ఆశ్రమమును ప్రవేశించవలెనన్న విషయమును చర్చించుచూ వుండా, మారీచుడు దుష్టుడైన రావణుని గుణములకు అసహ్యపడుతూ, అతనిని యెదిరించుటకు శక్తిలేక, వాని

చేతులలో చచ్చుటకు యిష్టము లేక యేమీ చేయలేని స్థితిలో రావణుని ఇష్టానుసారము అనుసరించ నంగికరించెను.

ఒక సుందరమైన, సీతారాములకు ఆకర్షవంతమైన రూపము ధరించి మారీచుడు తనలో తాను, ఆహా! ఈ దినమెంత సుదినమో కదా? కొన్ని నిమిషములలో అతి లోకసుందరులైన త్రిమూర్తులను దర్శించబోవుచున్నాను. సీత దృష్టి తనపై గాఢముగా ప్రసరించబోవుచున్నది. ఆ తరువాత రాముడు ధనుర్బాణధారియై నన్ను తరుముచూ నా వెంట రాబోవుచున్నాడు. రాములను అనుసరించవలసిన దాసుడను. రాముడే నన్ను అనుసరించుచూ వచ్చుచున్నాడనిన నేనెంత ధన్యుడనో. నేను చేయునంది మహా పాపమయినా అది నా బుద్ధి పుర్వకము కాదు. ఇది ఒక విధమైన బల ప్రయోగము కనుక నా తప్పు కాదు. ఏ తప్పైనను రామబాణము, రామ హస్తముతో, నా కాయమును సోకును. అప్పుడు ఈ మాయాదేహమును వీడుదును. అదే నా మహాప్రాప్తి. ఇది అందరికీ సాధ్యమా; అంతేకాక, నేను కాయమును వీడునప్పుడు నా కన్నులు రాముని చూచుచుండను. ఆ సుందర విగ్రహమే నా ముందు, ఆ మంగళ నామమే నా నాలుకయందు, ఆహా! యెంత ధన్యుడను! నాకంటే పుణ్యత్ముడు మరొకడుండడు కదా. అని తనలోని మధురభావములను తాను మంచిరీతిగా తలంచుచూ పర్ణశాల సమీపమునకు నడువ ప్రారంభించెను. సర్వజ్ఞుడైన రాముడు సర్వజ్ఞురాలైన సీత వారిరాకకై నిరీక్షించుచున్నారు.

ఇంతలో పర్ణశాల ముందు కపట మృగము అదురుతూ బెదురుతూ అటుఇటు పరుగెత్తుతూ, దృష్టిని మాత్రము సీతా రాముల వైపునకు మరల్చి, వారి ముందు నిలిచి వారినే చూచుచూ, మరి పొదలలో దూరుచూ, ఈ విధముగా అనేకమైన ఆటలాడ దొడగెను.

సీతారామలక్ష్మణులు చిరునవ్వులతో ఆ మృగముయొక్క సౌందర్యమును వర్ణించుచూ దాని చర్మము సువర్ణముగలదై వుండుటచేత, ఇది ఒక విధమైన నూతన జాతికి చేరియుండునని తమలో తాము వర్ణించుచూవుండు, కొంత సేపటికి, సీతా “ నాథా! ఎంత సుందర విగ్రహము. ఈ మృగమును మనము చెంత పెట్టుకొనిన, నేనెంతయో ఆనందముగా కాలము గడుపవచ్చు కదా!

ఒక్కొక్కపరి మీరిరువురు అనివార్య కార్యములందు నిమజ్ఞులయినపుడు నేని మృగముతో ఆడుకుంటూ కాలమును గడుపవచ్చు కదా? దయచేసి ఆ మృగమును పట్టింతురా? నా వినోదార్థము ఈ చిన్న సహాయమును చేయలేర? అని యెంతో ప్రీతిని ప్రదర్శించుట చూచి లక్ష్మణుడు, తల్లీ నేను గొనితెత్తునని లేచెను.

అయితే రాముడు లక్ష్మణుని ఆపి, వాని కపట నాటకము లక్ష్మణునికి తెలియదు కనుక, ఆ లేడి అతనికి చిక్కదని తనలో తాను తలంచి, " తమ్ముడా! దానికి యెట్టి గాయములు తగులక, యెట్టి ప్రమాదములకు అది గురికాక పట్టవలసి ఉండును, కనుక నేనే దానిని పట్టవలెను. సీత అభీష్టములను నేనే నెరవేర్చవలెను". అనుపదములతో లక్ష్మణుని తృప్తిపరచి, అతనిని అక్కడే వుండుమని ఆజ్ఞాపించెను.

అంతేకాదు! రాబోవు జరుగబోవు నాటకము సీతారాములకు తెలుసును కనుక గుట్టుగా లోనుంచుకొని, "లక్ష్మణా, ఈ అడవి రాక్షసుల నివాసము రెండు దినములకు పూర్వమే జరిగిన ఖరదూషణాదులు వధ తమ లక్ష్యమందుంచుకొని తిరిగి వారి బంధుమిత్రులు, మన పర్ణశాలపై దండెత్తివచ్చు. కాన నీవు సర్వసిద్ధముగా బాణములను యెక్కు పెట్టి నలుదిశలా కాపలాకాయవలసి యుండును. సీతను కనిపెట్టుకొని యుండును. ఎట్టి సమయమునందైనా సీతను వంటరిగా విడచి వెళ్ళకుము. ఈ మృగము చిక్కక ఒక వేళ కొంతదూరము పరుగెత్తవలసి వచ్చును. ప్రాణముతో పట్టవలెనుకనుక కొంత శ్రమపడి ఆలస్యముగా దొరకచ్చును; కాన జాగ్రతగా సమయోచితముగా బుద్ధి బలమును, దేహబలమును వుపయోగించి, సీతను కాపాడుచుండుము" అని చెప్పి రాముడు మాయమృగమును తరుముచూ వెళ్ళెను.

రాముడు ఆ మృగమును తరుముచుండ, ఆ మృగము ముందు చూడక తన దృష్టిని రామునిపై మరల్చి, ముందుకు పరుగిడుట రామునికెంతో ఆనందము కలిగించెను. అతుడు మారీచుడని రామునకు తెలుసు. తాను పరమ భక్తుడు, రామతత్వమును, రామశక్తిని పూర్వమే అనుభవించినవాడు; అందువలన రాముడు కూడనూ మారీచుని వైపునే దృష్టి వుంచుకొని వినోద రీతిగా దానిని తరుముచూ వెళ్ళుచుండెను. ఒక సమయమున రామునకు చిక్కినట్లు సమీపించును; మరొక సమయమున అది దూరముగా పరుగిడును. ఈ విధమైన ఆటలనుచూచి రాముడు చాలా వుల్లాసముగా దానితో ఆడుకొంటూ వుండినటుల ఆనందమునందుచుండెను. అతి దూరముగా వెళ్ళగానే రాముడు అమోఘాస్త్రమును ప్రయోగించెను: అది తగులగనే ఆ మాయామృగము "హా! లక్ష్మణా " అని గట్టిగ అరచినేలపడెను. ఆ ప్రశాంత వాతావరణమునా ఆ శబ్దము సీతాలక్ష్మణులు చెవిని బడెను.

వినీ వినక పూర్వమే సీత, " లక్ష్మణా వింటివా, మీ అన్నగారు కంఠస్వరము; నిన్ను పిలుచుచున్నారు. తక్షణమే వెళ్లి అతనిని కాపాడుము. ఈ రాక్షసులు మాయాధారులు. కపట వేషములు ధరించి అనేక కడగండ్లకు గురిచేతురు." అని ఆతురతను ప్రకటించుచు లక్ష్మణుని పంపుటకు

ప్రయత్నించెను. కాని బుద్ధిశాలి కనుక రామాజ్ఞనే ప్రధానముగా, ప్రాణ సమానముగా పాటించువాడగుటచేత, "తల్లీ ! రామచంద్రునకెట్టి కష్టములు రావు. రాముని యెట్టి రాక్షసుడైననూ యేమీ చేయజాలడు. వేలాది రాక్షసులను క్షణకాలములో వధించిన దృశ్యమును రెండు మూడు దినములకు పూర్వమే మీరు చూచితిరి కదా. మీరు కంగారు పడకు ధైర్యముగా వుండండి. త్వరలోనే క్షేమముగా పర్ణశాల ప్రవేశింతురు" అని సీతకు ధైర్యమును తెలుపుచూ లక్ష్మణుడు కదలక వుండేను.

ఇంతలో మరొకతూరి, " హా సీతా! హా లక్ష్మణా" అను పలుకులు వినిపించెను. అపుడు సీత మరింత ఉలిక్కిపడినటుల కంగారు పడి, "లక్ష్మణా, నీ వెందుకింత మొండిగా ప్రవర్తించుచున్నావు. నీ భావము నా కర్థమగుటలేదు. త్వరగా వెళ్లుము, మీ అన్నకు సంభవించిన చిక్కును తీర్చుము, సహాయపడుము. వెళ్ళుము. వెళ్ళుము" అని అనేక విధముల కంగారును ప్రదర్శించెను.

రామునకు ఎట్టి ప్రమాదము జరుగదని సీతకు తెలుసును. కానీ, ముందు జరుగబోవు నాటకమునకు ఇవన్నియూ పునాదులుగా తాను తలంచి, ఈ విధమైన అమాయకురాలి వలె ఆమె నటించుటకు పూనుకొనెను. లక్ష్మణుడు ఎన్ని విధములైన ధైర్యవచనములు చెప్పిననూ, సీత అతని మాటలను పెడచెవిని పెట్టుటను గమనించి, "తల్లీ ! రామాజ్ఞ నాకు ప్రాణ సమానము, సీతను కాపాడుకొనుచు, యెట్టి సమయమునందైననూ సీతను వీడి పోవద్దను రామాజ్ఞను నీవు వింటివికదా? కనుక నేను ఇక్కడినుండి యేమి జరిగిననూ ఒక అడుగైన వెనుకకు పోను" అని గట్టిగా తెలుపుటచేత,

అతనిని యెట్లయినను ఇక్కడనుండి పంపి రావణుని రప్పించి, ముందు రాక్షస సంహారమునకు తగిన మార్గమును, రాముడు వేసిన ప్లాను కనుక , రామసంకల్పమును నెరవేర్చనెంచి సీతా కూడా తన పట్టును వీడక, అనేక కఠిన వార్తలను కూడను ప్రవేశపెట్టెను.

లక్ష్మణుడు చెవులు మూసుకొని, " తల్లీ ! నేను నీబిడ్డను. తల్లి యేమన్ననూ నేను సహింతును" అని ప్రార్థించెను. కానీ మరింత కఠినా వాక్యములు పలుకుచూ నీవు వెళ్ళకున్న నేనే వెళ్ళుదునని సీత సాహసించగా, విధిలేక, మాటలు వినలేక, సీతా అడవిలో పయనము చేయుటకు అంగికరించక, తాను భారమైన హృదయముతో పర్ణశాలను వీడి, రాముని వెతకుచూ వెళ్ళెను.

లక్ష్మణుడు పర్ణశాలను వీడునపుడు సీతను లోనికి వెళ్ళమని తాము బైటకు రాక, లోనే తలుపులు బిగించుకొని వుండమని అనేక విధముల భద్రములుచేసి, చాలా ప్రార్థించి కదలలేక కదలెను. వనదేవతలను ప్రార్థించెను. పర్ణశాలకు ముందుభాగమున నాలుగుగీతలు గీచి, మంత్ర శక్తిని అందులో యిమిడ్చి జానకికి నమస్కరించి, ఈ గీతలు యెట్టి పరిస్థితియందైనా దాటి వెలుపలకు రావలదని దీనుడై

వేడుకొనెను. లక్ష్మణుడు మహా గుణవంతుడు, రెండు విధములైన ఆజ్ఞలలో తాను దేనినీ వీడుటకు మనస్కరించక లోలోనా పరితపించెను. రాముని ఆజ్ఞ మీరినందుకు, సీత యేకాంతమునకు భయపడుతూ వెనుకకు చూచుచూ, చూచుచూ నడవలేక నడచెను. మాయారూపధారియై ఋషిరూపమును ధరించి, సురాసురులు కూడను అతని పేరు చెప్పిన గడగడ వణకుదురో అట్టి శక్తివంతుడైన రావణుడు, పదార్థమును దొంగలించుటకు వచ్చిన కుక్కవలే, నలువైపులజూచి ఆశ్రమమున ప్రవేశించెను. నేరుగా తలుపులు తీయటకై సమీపించగా లక్ష్మణుడు గీచినగీటు అతనికి మంటలవలె కనుపించెను. అంత తాను గమనించి గీటుదాటిన తన కార్యమునకు భంగము జరుగుటయే కాక యేట్టి ప్రమాదము వాటిల్లునో అని తలంచి గీచినగీటుకు ఆవల నిలచి, "భవతీ భిక్షాందేహి" అని భిక్ష మడిగెను.

సీత గమనించి వీడు రావణుడే అని తలంచి కందమూలాదులను హస్తమందుంచుకొని అతిధికి అందించవలెనని తలుపుతీసి వెలుపలకువచ్చి నిలిచెను. రావణుడు అక్కడికి వెళ్ళుటకు భయపడి, నేను ఆశ్రమ ద్వారమును సమీపించును, ఇది నా దీక్ష అని మాయమాటలాడి, సితనే తనదగ్గరకువచ్చి భిక్షమందించమని కోరేను. సీత, " అతిధీ ! నామరిది గీచినగీటు నే దాటలేను, నివే లోనికి రమ్ము" అనగా మాయావేషధారి భయపడి, " అమ్మా ! నేను గీటునుదాటి లోనికిరాను, గీటు కటువైపునుండి యిచ్చిన భిక్ష నే స్వీకరించును. ఇది మాబోటి తాపసులకు మంచిది కాదు! ఆకలి ఆకలి అని తాను అనేక ఆడంబరములు చేయుట గమనించి సీత గీటుదాటి భిక్ష వేయుటకు పూనుకొనేను.

ఇదంతా క్షణములో జరిగెను. ఆమె గీటు దాటేనోలేదో రావణుడు ఆమెను చేపట్టిలాగి యెత్తుకొనిపోయి, రథమునందుంచుకొని ఆమె యెన్నివిధముల విలపిల్ల చున్నను లెక్కజేయక అతి వేగముగా రథమును నడిపించెను. సీత, " హా రామా! లక్ష్మణా! త్వరగావచ్చి నన్నీ దురాత్ముని బారినుండి తప్పించుకొనుడు". అని కేకలు వేసెను. ఈ కేకలు వినుచున్న పంచవటీ తీరమున నున్న ఋషులు, వనచరులు చేయునదిలేక ఈ మహాపకారమునకు దుఃఖించిరి కాని తప్పిం చలేకపోయిరి.

**(ఈ బాగము రామకథ రసవాహినిలో నుంచి సేకరించ బడినది. రామకథ రసవాహిని రచించినవారు బగవాన్ సత్య సాయిబాబాగారు. ఈ బాగము చదివిన తరువాత అందరూ రాముని అనుగ్రహం పొందుతారని ఆశిస్తున్నాను)**

**(సేకరన చేసినావారు ఆక్షర ఐశ్వర్య బాస్కర్ రావు) – TAM's Telugu class student**

**(Compiled by, Aksharaaishwarya Dr.Basker Rao , Batu Caves KL , April 2018 )**

## The Inner Meaning

Rama is the Indweller in every body. He is the *Atma-Rama*, the *Rama* (Source of Bliss) in every individual. His blessings upsurging from that inner spring can confer peace and bliss. He is the very embodiment of *dharma*, of all the codes of morality that hold mankind together in love and unity.

The *Ramayana*, the Rama story, teaches two lessons: the value of detachment and the need to become aware of the Divine in every being.

Faith in God and detachment from objective pursuits are the keys for human liberation. Give up sense objects, and you gain Rama. Sita gave up the luxuries of Ayodhya so she could be with Rama, in the period of "exile". When she cast longing eyes on the golden deer and craved for it, she lost the presence of Rama. Renunciation leads to joy; attachment brings about grief. Be in the world, but not of it.

Each brother, comrade, companion, and collaborator of **Rama** is an example of a person saturated with *dharma*.

**Dasaratha** is the representative of the merely physical, with the ten senses. The three qualities (*gunas*) —serenity, activity, and ignorance (*sathwa*, *rajas*, *thamas*)— are the three queens.

The four goals of life, the *purusharthas* —i.e. righteousness, riches, fulfilment, and liberation— are the four sons.

**Lakshmana** is the intellect; **Sugriva** is discrimination (*viveka*); **Vali** is despair; and **Hanuman** is the embodiment of courage.

The bridge is built over the ocean of delusion. The three *Rakshasa* chiefs, **Ravana**, Kumbhakarna, and Vibhishana, are personifications of the active (*rajasic*), ignorant (*thamasic*), and pure (*sathwic*) qualities.

**Sita** is the Awareness of the Universal Divinity (*Brahma-jnana*), which the individual must acquire and regain while undergoing travails in the crucible of life.

Make your heart pure and strong, contemplating the grandeur of the *Ramayana*. Be established in the faith that Rama is the Reality of your existence.

**MAYAMRUGAM (THE ANIMAL DECEPTION) : A SUMMARY**

Listening to Surpanakha's description about Rama, Lakshmana, Sita and their exilation, Ravana's heart was filled with lust for Sita and hatred toward Rama and Lakshmana. He tirelessly planned ways to get Sita away from them. Vibhishana, on the other hand, was listening to the story with joy in his heart and tears in his eyes. He yearned deeply for the chance of being in their divine presence and falling at their feet. He began living in the constant meditation of their glory from that very moment.

Ravana had fallen from the *yogic* heights that he had reached in previous lives, so he was roaming about as a demon. He was a great devotee of God, but he was not aware that Rama was Narayana Himself in human form to destroy the demonic wickedness on earth. Ravana ignored the divine in him. He relied on his demonic nature and convinced himself that the brothers (Rama and Lakshmana) were only mere royal princes. He resolved that he would kill them both and bring away the lady of whom he was so lustful for. He promised his sister that he would avenge the injury inflicted on her in that manner.

Ravana took his seat in the chariot and hurried to Maricha's seashore and told him what had happened. He ordered Maricha to help him. Maricha said that they were not common princes and advised him to not carry out his plan. Ravana threatened to punish Maricha if he did not yield to his will. Maricha decided that it was better to die at Rama's hands than at the hands of the demon that Ravana was. He agreed to Ravana because he had no way to escape from Ravana's anger.

Ravana went to the Dandaka forest with Maricha. On the way, Ravana told Maricha to transform himself into a lovely golden deer. He wanted Maricha to capture the attention of Rama, Sita, and Lakshmana.. Ravana told him, "Rama will try to capture you and you should lead him far into the distance; from there, you must yell painfully, 'O Sita! O Lakshmana,' in a voice exactly like Rama's."

At Panchavati, Sita and Rama suddenly felt that the moment of fulfilment of their task had come. Rama sent Lakshmana to collect tubers and fruits for the day.

Rama told Sita, "Companion! You know all. Both of us know why we have come on earth and what our task is. That task is now calling us.. Both of us assumed these human bodies through rites associated with the fire principle. Therefore, Sita, act as an ordinary human being hereafter. I will also act as an ordinary human being and show sorrow and anxiety on your account —the pangs of separation and the pain of loneliness. The world would keep in mind only these modes of behaviour and take us as human. They will accept them as worldly conduct and natural reaction.
Remember that our smallest act has to be ideal for the householders of the world. We have to hold forth models in the relationship between husband and the wife; (act based on truth and righteousness). Our activities have to follow the guidelines laid down in the spiritual texts (*sastras*). We have to shape our lives in an exemplary manner, so that common people can be inspired and would do the same.

We must ensure the destruction of Ravana and the demon (*rakshasa*) brood. But there can be no effect without a cause, so we must create a cause to justify it. Therefore, **place your**

**divine splendour in the keeping of the God of Fire, Agni, and move about as an ordinary woman caught in the coils of illusion (*maya*)**. Ravana has his lustful passion.
We have to prepare a situation that appears as though Ravana kidnapped you. The world has to realise that Ravana's 'dedication and devotion to God' are not pure, for 'what use is that sense of surrender if it is tarnished by craving for sensual pleasure and immoral yearnings?' The devotion to God is polluted by lust and is as foul as dirt —these truths have to be emphasised now, for the benefit of mankind. If one does not give up one's demonic passions they become unholy.
The beginning of his end has arrived. Today, we have to be separated from each other. Of course, we are inseparable entities, and nothing can keep us apart. Yet, we have to pretend that it has happened in order to render the make-believe effective. Go now, and place your divine form in the keeping of Agni. It is time for Lakshmana to return with the fruits and tubers —and Ravana is ready with his perverted intelligence.

You will have to burn Lanka to ashes, not by fire but by you as fire. And Rama has to kill Ravana. This mystery is to be kept from Lakshmana. He is our instrument. When this task is accomplished and we have to re-enter Ayodhya, I will accept you again from the fire. It will transform into a lesson for the world. The drama starts now," Rama said.
Both Sita and Rama decided on their plan and awaited Ravana's strategy.

After Lakshmana came back with fruits and tubers, they ate a simple meal and admired the charming landscape of the forest. Ravana and Maricha were nearby. Maricha changed his into a beautiful golden deer and presented himself before the all-knowing Rama and Sita who were waiting for him. Sita wished to Rama to play with the deer and Rama went to catch it. He ordered Lakshmana to take great care of Sita and not leave her alone under any circumstance.

Rama knew the deer was Maricha, His devotee. Rama chased him further away from their hut and shot an arrow straight to the deer. Maricha screamed in pain, "Ah! Sita! Ah! Lakshmana!" (in Rama's voice) and collapsed. Sita and Lakshmana heard the screams.

Sita forced Lakshmana to go after Rama, but Lakshmana was intelligent and told her that no one could harm Rama. Lakshmana followed his brother's orders to look after Sita. Another cry came again "Ah! Sita! Ah! Lakshmana!".
Sita was even more agitated and persuaded Lakshmana to help Rama (Although she knew Rama cannot be touched. The drama has to start to ensure Ravana's fall). So, she used sharp painful words that made Lakshmana leave to search for Rama. Lakshmana told Sita to never leave their hut and drew four lines around the hermitage, invoking on them with mantric power. He asked Sita not cross the line, and he left with a heavy heart as he was caught between two loyalties of commands.


At that moment, Ravana transformed into a sage (*rishi*), and tried to enter the hut but was stopped by the lines drawn by Lakshmana, that seemed to raise fire. He shouted for alms and Sita heard him and knew that it was Ravana. She brought food to the door and asked Ravana to get them from her, but Ravana used many reasons to force Sita to cross the lines and give him the food. The moment Sita crossed the lines, he lifted her by the arm and drove her away in his chariot. Sita screamed, "O Rama! Lakshmana! Come and save me from this wicked monster."

The entire forest faded green to brown when the voice of agony passed through it. Inside the chariot, she gave him a piece of warning that his whole dynasty would be wiped out;  she also called upon Rama and Lakshmana to rescue her.

## PICTURES DEPICTING THE RAMAYANA



**1. BALA KANDA**



**2. AYODHYA KANDA**



**3. ARANYA KANDA**



**4. KISHKINDA KANDA**



**5. SUNDARA KANDA**





**6. YUDDHA KANDA**





**7. UTTARA KANDA**